సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ఉసురు తీస్తున్న రుణాలు

- అధిక వడ్డీలతో ఆగుతున్న గుండెలు
- ఆత్మహత్యలకు దారితీస్తున్న వైనం
- కొంపముంచుతున్న ఐపిఎల్ బెట్టింగ్‌లు
- లైసెన్స్ లేకుండానే వడ్డీ వ్యాపారం
- అధిక వడ్డీదారులపై పోలీసుల చర్యలేవీ?

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అధిక వడ్డీలు నిరుపేదల ఉసురు తీస్తున్నాయి.. సామాన్యుల ఆసరాను అవకాశంగా తీసుకున్న వడ్డీ రాకాసురుల వేధింపులు తాళలేక పేదల గుండెలు ఆగిపోతున్నాయి.. వేల కోట్ల రుణాలు తీసుకుని బ్యాంకులకు ఎగ్గొట్టిన కార్పొరేట్ ఆసాములు దేశం నుంచి పారిపోయి దర్జాగా విదేశాల్లో సేద తీరుతుండగా... బతుకు తెరువు కోసం రుణం తీసుకుంటున్న పేదలు రుణదాతల వేధింపులు తాళలేక ఉరికొయ్యలకు వేలాడుతున్నారు... మరి కొంతమంది కట్టుబట్టలతో పిల్లాపాపలతో సొంత ఊరు నుంచి కనుమరుగు అవుతున్నారు. ఇంకొంతమంది తీసుకున్న డబ్బు చెల్లించలేక ఐపి పెడుతున్నారు. వడ్డీ రాకాసురులను కట్టడి చేసేవారు లేకపోవడంతో వారి ఆగడాలు ఆకాశాన్నంటుతున్నాయి. మదనపల్లి డివిజన్‌లో రుణదాతల వేధింపులు తాళలేక ఎంతోమంది నిరుపేదలు ప్రాణాలు తీసుకోగా మరి కొంతమంది పుట్టిన ఊరు నుంచి పారిపోగా ఇంకొంతమంది కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలో వారం రోజుల కిందట ఒకే రోజు వడ్డీ దారుల వేధింపులు తాళలేక రైలు కింద పడి ఐదుగురు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో దంపతులు ఇద్దరు ఆత్మహత్య చేసుకోవడం హృదయాన్ని కలిచివేసింది. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా వడ్డీదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఉంది. మదనపల్లె పట్టణంలో జీవించే ఓ చేనేత కార్మికుడు తీసుకున్న అప్పుకు అధిక వడ్డీలు కట్టలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చీర వ్యాపారం చేసుకుంటున్న ఒక మహిళ వడ్డీదారుల వేధింపులు తాళలేక ఐపి వేసిన సంఘటన కూడా చోటుచేసుకుంది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు వడ్డీ వ్యాపారస్తుల వేధింపులకు బలయ్యారు. అధికంగా వడ్డీలకు డబ్బులు ఇస్తూ వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాల్సి ఉంది.

కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి డివిజన్‌లో అనేకమంది బ్యాంకుల కంటే ప్రయివేట్ వ్యక్తులు దగ్గరే

కుటుంబ అవసరాల కోసం రుణాలు

ఎక్కువగా రుణం తీసుకుంటున్నారు. పిల్లల చదువులు, వ్యాపారాల నిమిత్తం, వ్యవసాయం పంటల సాగు, ఇంటి నిర్మాణాలు, పిల్లల వివాహాల కోసం ప్రయివేట్ వ్యక్తుల నుంచి అధిక వడ్డీకి డబ్బులు తీసుకుంటున్నారు. వ్యాపార, వ్యవసాయ రంగంలో నష్టాల రావడంతో కొంత మంది తిరిగి చెల్లించలేని పరిస్థితి నెలకొంటుంది. వడ్డీతో పాటు అసలు కూడా చెల్లించే పరిస్థితి లేకపోవడంతో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుంటున్నారు.

లైసెన్స్ లేకుండానే వడ్డీ వ్యాపారం

మదనపల్లి పట్టణంలో అధిక వడ్డీ వ్యాపారం చేసేవారు అనేకమంది ఉన్నారు. వీళ్లే కింద వడ్డీకి డబ్బులు ఇస్తారు. వీరు 100కు రూ.ఐదు నుండి పది వరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. లక్ష తీసుకుంటే వారానికి పది వేలు చొప్పున నెలకు నాలుగు వారాలకు గాను అక్షరాల వడ్డీ మాత్రమే 40 వేల వరకు చెల్లించాల్సి వస్తుంది. ప్రతి వారం, వారం వడ్డీ కట్టకపోతే అప్పుడు మొదలవుతాయి వేధింపులు. వడ్డీలు ఇచ్చిన మహిళలే, తీసుకొనేది కూడా మహిళలే. లైసెన్స్ లేకుండా ఇబ్బడిముబ్బడిగా వడ్డీ వ్యాపారం చేస్తుంటే వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పలువురు బాధితులు కోరుతున్నారు.



కొంపముంచుతున్న ఐపిఎల్ బెట్టింగ్

ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. ఈ క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి బెట్టింగ్ భారీ ఎత్తున జరుగుతున్నాయి. 20 రోజులుగా మదనపల్లి పట్టణంలో రహస్యంగా బెట్టింగులు కొనసాగుతున్నాయి. విద్యార్థులు, యువకులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు సైతం బెట్టింగ్ చేసుకుంటున్నారు. అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని క్రికెట్ మ్యాచ్‌ల్లో పోగొట్టుకుంటున్నారు.

వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు

అధికంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై నిఘా ఉంచి, వడ్డీ డబ్బులు కోసం ఎవరైతే వేధింపులకు గురి చేస్తున్నారో వారిపై ఉక్కు పాదం మోపుతాం. వడ్డీదారుల వేధింపులు తాళలేక జీవించలేక చాలామంది చనిపోవడం వాస్తవం. ఆత్మహత్య చేసుకునే స్థాయికి వచ్చారంటే వేధింపులు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఎవరైనా బాధితులు ఉంటే తన దగ్గరకు వచ్చి వడ్డీ వ్యాపారులపై ఫిర్యాదు చేయవచ్చు. ప్రశాంతమైన మదనపల్లిలో శాంతి భద్రతల పరిరక్షణ, ఆత్మహత్యల నివారణ, భూ కబ్జాలు అరికట్టేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాం.

- కె.కేశప్ప, డిఎస్పి, మదనపల్లి.

భూములకు త్వరగా పరిహారం చెల్లించాలి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారులు ఎన్‌హెచ్ 71 మదనపల్లి నుండి పీలేరు, ఎన్‌హెచ్ 71 కడప నుండి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్ పరిధిలో ఇప్పటికే సేకరించి అవార్డు పాస్ చేసిన భూములకు వేగంగా పరిహారం పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులకు సేకరించిన భూములకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం చెల్లింపు అంశంపై ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎన్‌హెచ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్71 కింద మదనపల్లి నుంచి పీలేరు వరకు వాయల్పాడు, కలికిరి, మదనపల్లి, పీలేరు నాలుగు మండలాల్లో సేకరించిన భూములకు సంబంధించి అవార్డ్స్ పాస్ చేసిన వాటిలో 84 శాతం పరిహారం చెల్లింపు చేశారన్నారు. వచ్చే వారంలోగా 90 శాతం మేర తప్పనిసరిగా చెల్లింపులు పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓను ఆదేశించారు. అదనంగా అవార్డ్స్ పాస్ చేసిన వాటిలో 61 శాతం మేర చెల్లింపులు చేశారని, ఇందులో కూడా వచ్చే వారంలోగా 80 శాతం మేర పరిహారం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌హెచ్ 716 కింద కడప నుంచి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్‌కు సంబంధించి 72 కిమీల మేర నిర్మిస్తున్న జాతీయ రహదారిలో నందలూరు, రాజంపేట, ఓబులవారిపల్లి పుల్లంపేట, రైల్వేకోడూరు 5 మండలాల్లోని 24 గ్రామాల పరిధిలో ఇప్పటికే సేకరించిన భూములకు సంబంధించి పరిహారం చెల్లింపు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారులకు త్వరితగతిన పరిహారం చెల్లించేందుకు తహశీల్దార్లు కృషి చేయాలన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టరుకు సూచించారు. ఆయా అంశాలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్‌పై వెంటనే నివేదికల రూపొందించి తదుపరి మంజూరు నిమిత్తం కలెక్టరేటుకు పంపించాలని సూచించారు. కోర్టు కేసులు మినహా అన్ని ఫైల్స్ వచ్చే వారంలోగా తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. భూసేకరణ జరిపిన లబ్ధిదారులలో కొంత మంది ఇతర ప్రాంతాల్లో ఉన్నారని తాసిల్దార్లు కలెక్టరుకు వివరించారు. వీఆర్వోలు గ్రామాలలో విచారించి సంబంధిత లబ్ధిదారుల చిరునామాలు కనుగొని సమాచారం అందజేసి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్, ఆర్డీఓలకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మురళి, ఎన్‌హెచ్ అధికారులు, తహశీల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి

- రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా నిరసన

నిరసన తెలుపుతున్న సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రెజ్లర్లను వేధించిన బిజెపి ఎంపీ బిజు భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాయచోటి మెప్మా కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు వారే మహిళలను వేధించడం దుర్మార్గంమని పేర్కొన్నారు. రైజ్లర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మహిళలను లైంగికంగా వేధించడం దారుణమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అని విమర్శించారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో దళితులకు మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగికంగా వేధించిన ఎంపీని అరెస్టు చేయాలని ఒక మైనర్ బాలిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అరెస్టు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. తక్షణం రైజ్లర్ల జాతి అధ్యక్షుడి నుంచి తప్పించి వెంటనే ఎంపీని భర్త చేయాలన్నారు. నాలుగు రోజులుగా ఆందోళన జరుగుతున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. కుస్తీ పోటీల్లో ప్రతిభ కనబరిచే వారిని. ఆక్టివ్‌గా ఉన్న వారిని ప్రోత్సహించాల్సిన ఎంపీ వింతగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. ఆల్ ఇండియా పిలుపులో భాగంగా కడపలో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నరేష్ శివ, సిఐటియు నాయకులు శిద్దముల్లు ఉమా అరుణ మంగమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద రేజ్లర్ల మహిళలను వేధించిన బిజెపి ఎంపీ బిజు భూషణ్ శరన్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా కన్వీనర్ మర్రిమాను భాగ్యమ్మ, జిల్లా నాయకులు యదురూరి సుజాత డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రజాప్రతినిధులు వారే మహిళలను వేధించడం దుర్మార్గమన్నారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో దళితులకు మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం : ఎఎస్‌పి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎఎస్‌పి, ఐసిడిఎస్ పీడీ

ప్రజాశక్తి-రాయచోటి

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో వీఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో పాతగొల్లపల్లెకు చెందిన యువకులు తీసిన ఇంటికి వెలుగు ఆడబిడ్డ, బైక్‌కు వెలుగు హెల్మెట్ అనే షార్ట్ ఫిల్మ్‌ను అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మీ కలిసి విడుదల చేశారు. అనంతరం వారు షార్ట్ ఫిల్మ్‌కు సంబంధించిన పోస్టర్ల ను విడుదల చేసి విద్యార్థులతో కలిసి ఆ చిత్రాన్ని వీక్షించారు. విద్యార్థుల కోసం అక్కడ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు హెల్మెట్ రక్షణగా ఉంటుందని దీంతో ప్రాణాపాయం నుండి భయటపడవచ్చునన్నారు. మోటార్ వాహనం చట్టంలోని నిబంధనల కోసమో, పోలీసులు వేసే జరిమానాల నుంచి తప్పించుకోవడం కోసమో కాకుండా మన భద్రత కోసం, డ్రైవింగ్ చేసే సమయంలో మన కుటుంబాలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. సాయి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్డీఎస్ ఛైర్మెన్ సురేంద్ర రెడ్డి లు మాట్లాడుతూ యువత పెడదోవపడకుండా భాధ్యతయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వల్లన రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చునని వారు తెలిపారు. రాయచోటి ప్రాంతానికి చెందిన యువత ఇటీవల కాలంలో ఇలాంటి చక్కటి షార్ట్ ఫిల్మ్ లు తీయడం గొప్ప విషయమని సినీ నటుడు ముజీబ్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలాజీ, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ గంగాప్రసాద్, నటులు యోగి, నాగార్జున, శ్రీను పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ గంగా ప్రసాద్

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

మున్సిపల్ వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలతో బాధ్యతగా మెలగాలని సమయపాలన తప్పక పాటించాలని కమిషనర్ గంగా ప్రసాద్ సిబ్బందికి సూచించారు. గురువారం పట్టణంలోని కొత్తపల్లి-1 సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్ల హాజరు పట్టిక, రికార్డులు తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు తప్పక వేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఎప్పటికప్పుడు పేదలకు గడప వద్దకు చేరా వేయాలని వాలంటీర్లకు సూచించారు. ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ రౌనక్ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై కమీషనర్ తో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

'భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం'

భగీరథుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ గిరీష అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ గిరీష, డిఆర్‌ఒ సత్యనారాయణలు పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వ జీవకోటికి ప్రాణాధారమైన పవిత్ర గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన మహనీయులు అపర భగీరథుడు అన్నారు. భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహానుభావుడన్నారు. ఆయన పట్టుదలకు మారు పేరని, అందుకే ఆయన అపర భగీరథుడుగా పేరొందారన్నారు. పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమైన భగీరథుని ఆదర్శంగా తీసుకొని సమాజం కొరకు సేవ చేయాలన్నారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, వార్డెన్‌ల స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మనోహర్‌రెడ్డి, కలెక్టరేట్ అధికారులు పూలమాలవేసి నివాళులర్పించారు.

వేగవంతంగా గ్రామాల్లో రీసర్వే పనులు

రాయచోటి: గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సిసిఎల్‌ఏ కార్యాలయం నుండి రీసర్వే పురోగతి పై కలెక్టర్‌లు, జెసిలతో సిసిఎల్‌ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ గిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వేను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ఓఆర్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్ ప్రక్రియలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బౌండరీ కన్ఫర్మేషన్, ఏరియా వ్యాలీడేషన్లను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ఓఆర్, 13 నోటిఫికేషన్ తదితర ప్రక్రియలన్నీ కూడా పురోగతి కనిపించాలని, రోవర్ల ద్వారా హద్దురాళ్లు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రీసర్వే పనులన్నీ సకాలంలో పూర్తిచేయలన్నారు. రోవర్ల ద్వారా హద్దురాళ్లు నాటడంలో లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్, మ్యుటేషన్, డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మురళి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయారాజ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో జాప్యం వద్దు : ఎంఇఒ

రాజంపేట అర్బన్ : పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో జాప్యం కూడదని ఎంఇఒ వెంకటేష్ నాయక్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఆర్‌సిలో గురువారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహిస్తామన్నారు. పాఠశాల భౌతిక వనరులు, పరిసరాల పరిశుభ్రత, తరగతిగదులు, ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పాఠశాలలో నిర్వహించు వివిధ రకాల పరీక్షలు గురించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌పి నరసారెడ్డి, ఎంఆర్‌సి, సిఆర్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

'మే నెలాఖరులోగా భూసేకరణ పూర్తి'

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

మే నెలాఖరులోగా ఝరికోన, గాలివీడు, రామాపురం, ఎల్ఆర్ పల్లె సప్తై ఛానల్, లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పూర్తిచేయాలని తహశీల్దార్‌లను కలెక్టర్ గిరీష ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భూ సేకరణ వేగవంతంపై సంబంధిత తహశీల్దార్‌లు, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టులకు భూ సేకరణ ఎంత చేశారు ఎంత చేయాలి ఏ స్టేజిలో ఉంది తదితర వివరాలు అడిగి తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో డిక్లరేషన్, ప్రపోసల్స్, అవార్డు, పొజిషన్ హ్యాండ్ ఓవర్ తదితర భూ సేకరణ స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. గాలివీడు లిఫ్ట్ స్కీం సంబంధించి రాయచోటి మండలంలో మాధవరం, గొర్లముద్దివీడు గ్రామాలు, గాలివీడు మండలంలో గాలివీడు, పేరంపల్లి, గోపనపల్లి, ఎగువగొట్టివీడు, నూలివీడు, మాధవరం గ్రామాల్లో మొత్తం పట్టాభూమి 25.350 ఎకరాలు, డీకేటి భూమి 7.960 ఎకరాలు, ప్రభుత్వ భూమి 6.480 ఎకరాలు, మొత్తం 39.290 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఝరికోన లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి, దేవపట్ల గ్రామాల్లో మొత్తం పట్టా ల్యాండ్ 9.240 ఎకరాలు, డీకేటి ల్యాండ్ 1.810 ఎకరాలు, ప్రభుత్వ భూమి 15.140 ఎకరాలు, మొత్తం జరికోన లిఫ్ట్ ఇరిగేషన్ 26.290 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. లిఫ్ట్ స్కీమ్ రామాపురం మండలంలోని కల్పనాయన చెరువు, గోపగుడిపల్లి, గువ్వల చెరువు, లక్కిరెడ్డిపల్లె మండలంలోని చెంచర్లపల్లె, దబ్బేపల్లి, కుర్నూతల, మద్దిరేవుల గ్రామాల్లో మొత్తం 71.323 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఫారం సి పూర్తయిన వెంటనే అవార్డు పాస్ చేసి పరిహారం పంపిణీ చేయాలన్నారు. సప్తై ఛానల్ సంబంధించి రామాపురం మండలం హసనాపురంలో 6.174 ఎకరాలు, లక్కిరెడ్డిపల్లి మండలంలోని దిన్నెపాడు, బి.ఎర్రగుడి, కుర్నూతల, మద్దిరేవుల గ్రామాలలో మొత్తం 35.151 ఎకరాల భూసేకరణ చేయాల్సిందన్నారు. నిర్దేశించిన గడువులోగా భూ సేకరణ ప్రక్రియ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. సమీక్షలో రాయచోటి ఆర్‌డిఓ రంగస్వామి, ఇరిగేషన్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సూపర్డెంట్ మహేశ్వర రెడ్డి, తహశీల్దార్‌లు, పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి

రైతు సంక్షేమమే జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం శెట్టిపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, జడ్‌పిటిసి గొర్ల కవిత, సర్పంచుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, రాష్ట్ర కార్యదర్శి వెంకట రమణారెడ్డి, ఎంపిటిసి రామరాజు, యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, గొర్ల అనిరుధ్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ, మాజీ ఎంపిటిసి శివయ్య పాల్గొన్నారు.

నేడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాక

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం రైల్వేకోడూరుకు రానున్నారని కలెక్టర్ గిరీష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు నుంచి రోడ్డు మార్గంలో ఆయన కోడూరుకు చేరుకుంటారన్నారు. స్థానికంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ అగ్రిల్యాబ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం అక్కడ రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రైల్వేకోడూరు నుంచి బయలుదేరి 12:30కు అనంతరాజుపేటకు చేరుకుంటారన్నారు. అక్కడ ఉద్యానవన విశ్వ విద్యాలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం నెల్లూరుకు బయలుదేరి వెళతారని తెలిపారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి : ఎంపీ

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్

విద్యార్థులు ఇష్టపడి చదవాలని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన మదర్ థెరిసా బ్లాక్‌ను కళాశాల చైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసినవారికి ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి డిగ్రీ పూర్తి చేస్తే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఎపిఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజరెడ్డి, శ్రీనివాస డిగ్రీ కళాశాల ఛైర్మన్ కృష్ణారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, జడ్‌పిటిసి ఉదయ్ కుమార్, ఎంపిపి రెడ్డిమ్మ వెలుగు చంద్ర, వైస్ ఎంపిపి రమణ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రహారం అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న సూపర్వైజర్

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-కలకడ

అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని సూపర్వైజర్ నాగరత్న సూచించారు. గురువారం సంబేపల్లి మండలంలోని అగ్రహారం, ఎస్.సోమవారం హరిజనవాడ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయించిన సమయానికి అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, మధ్యాహ్నం 12 గంటల వరకు కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చిన్నారుల సంరక్షణ తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో రికార్డులు పరిశీలించి, మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు సరస్వతి అంజనమ్మ, సులోచన పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి : డిపిఒ

ప్రజాశక్తి-రామాపురం

చెత్త నుంచి సంపద సృష్టించాలని ఐసిడిఎస్ ఇన్ఛార్జి, డిపిఒ ధనలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట సచివాలయం, ఎస్డబ్ల్యుపిసి కేంద్రం, అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్డబ్ల్యుపిసి కేంద్రాన్ని పరిశీలించి చెత్త నుంచి సంపద ఎలా ఉపయోగించుకోవాలి, నిర్వహణ ఎలా చేసుకోవాలనే దానిపై సంత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సలహాలు, సూచనలు ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో ఆధార్ ఎన్రోల్మెంట్ త్వరగా చేయించాలని సూచించారు. కార్యక్రమంలో యుపిఒలిడ్ ఉషారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మజ, అరుణ పంచాయతీ కార్యదర్శి మధుసూదన్రెడ్డి, సచివాలయ సిబ్బంది, మైనార్టీ నాయకుడు ఆయుబ్ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండల కేంద్రమైన నిమ్మనపల్లి పంచాయతీ పరిధిలోని ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గిరిధర్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మనపల్లి మండల కేంద్రం కావడం, దుకాణాలు అధికంగా ఉండటం, ప్రతి సోమవారం వారపు సంత జరుగుతుండడం కారణంగా ప్రతిరోజు పారిశుధ్య పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కోటకిందపల్లిలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టామని అన్నారు. కోటకిందపల్లిలో ఒక్కటే వీధి కలదని, మురుగునీటి కాలువ అందుబాటులో లేనందున ప్రజలు వినియోగించే నీరు రోడ్డుపై రావడంతో తరచూ నీరు రోడ్డుపై నిలుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరిధర్ నాయక్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రామకృష్ణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రామకృష్ణ

నిమ్మనపల్లి ఎస్ఐగా పి.రామకృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పి.ఫాతిమా డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విభాగం, రాయచోటికి బదిలీ కాగా, టి.సుండుపల్లిలో ఎస్ఐగా పనిచేస్తున్న పి.రామకృష్ణ నిమ్మనపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు- పోలీసులు మధ్య సత్సంబంధాలు ఉండాలని, ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించటానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

సామాజిక తనిఖీపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వ హైస్కూల్లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.రంగనాథ రెడ్డి, ఆర్పి మునినాయక్ పాల్గొని పాఠశాలల సామాజిక తనిఖీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహించబడుతుందని సూచించారు. పాఠశాల భౌతిక వనరులు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు, ఫర్నిచర్, తాగునీరు విద్యుత్ సౌకర్యము, పాఠశాలలో నిర్వహించు వివిధ రకాల పరీక్షల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

హెల్త్ వెల్నెస్ సెంటర్స్ జన ఆరోగ్య సమితి ఖాతాలు సర్పంచ్, సిహెచ్ఒలు సంయుక్తంగా ఖాతా తెరిచి నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాతీయ ఆరోగ్యమిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్.లోకవర్ధన్ అన్నారు. గురువారం మధ్యాహ్నం ఆయన మండలం లోని పల్లవోలు వైఎస్ఆర్ విలేజీక్లినిక్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ విలేజీ క్లినిక్లో ఒపి సంఖ్య పెంచాలని గ్రామ వాలంటీర్లు, ఆశాకార్యకర్తలు ద్వారా వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ద్వారా అందించు సేవలు గురించి ప్రతీ ఇంటికి సమాచారం అందించాలని కోరారు. క్లినిక్ లో 67 రకాల మందులు, 14 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, వీటిల్లో బి.పి,షుగర్ ,మలేరియా, డెంగీ, హెచ్బి పరీక్షలు ఉన్నాయని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రతీ క్లినిక్కు ఒక జనఆరోగ్య సమితి అకౌంట్ యూనియన్బ్యాంక్లో సర్పంచ్ మరియు సిహెచ్ఒ జాయింట్ ఖాతా ఓపెన్ చేసుకోవాలని సూచించారు. డాక్టర్ వైఎస్ఆర్ క్లినిక్కు సంబంధించి నిర్వహణకు రూ.4000 ఆ ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలోహెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్రఫీ, ఎంఎల్హెచ్పి, సిహెచ్ఒ భానుప్రియ పాల్గొన్నారు.

రసాయనాలు లేని వ్యవసాయమే లక్ష్యం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని పివిజిపల్లి, రామసముద్రం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్పై ర్యాలీ నిర్వహించినట్లు మండల ప్రకృతి వ్యవసాయ ఇన్ఛార్జి పి.మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా రసాయనాలు లేని వ్యవసాయమే లక్ష్యమని, అనేక రకములైన పంటలు వేయడం వలన కలిగే లాభాల గురించి కషాయాలు, ద్రావణాలు నినాదాలతో ర్యాలీ చేపట్టామని అన్నారు. సంఘంలోని ప్రతి మహిళ కిచెన్ గార్డెన్ వేసుకోవడం వలన కలిగే లాభాలను గురించి వివరించారు. పిఎండిఎస్ 30 రకాల విత్తనాలు సాగు చేయడం వలన భూమి సారవంతమై మంచి దిగుబడిని ఆదాయాన్ని సమకూరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్పిబి ప్రభాకర్, లోకేశ్వర్రెడ్డి, వి.సునీత దేవి, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్కు అంతరాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని వత్తలూరు, రెడ్డిపల్లి, దలవాయిపల్లి, టీ.కమ్మపల్లి, మొదలగు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నాడు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు 33/11కెవి విద్యుత్ అంతరాయం కలుగుతుందని సబ్ ఇంజనీర్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా కోరారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు

ఎస్వి విద్యార్థుల విజయకేతనం

రైల్వేకోడూరు : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎన్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో సిఇసి తెలుగు మీడియంలో బి.సురేఖ 970, మార్కులతో టౌన్ఫస్ట్ సాధించిందని, ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో బి.నర్మదా 970 మార్కులు సాధించిందన్నారు. 21 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని, జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో బి.నిరంజన్ కుమార్రెడ్డి 458, కె.నికిత 458 మార్కులు సాధించి టౌన్ఫస్ట్ సాధించారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్తో పాటు డైరెక్టర్ ఎస్.వసుంధర అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

బి.కొత్తకోట విద్యార్థికి స్టేట్ సెకండ్ ర్యాంక్

తండ్రితో హసన్ వల్లి

బి.కొత్తకోట : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బి.కొత్తకోటకు చెందిన విద్యార్థి హసన్వల్లి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు కైవసం చేసుకున్నాడు. రంగసముద్రం రోడ్డులో నివాసముంటున్న ఎస్.ఇమామ్ కుమారుడు ఎస్.హసన్వల్లి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ హెచ్ఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.ఇంటర్ ఫలితాలలో 935 మార్కులు సాధించి సత్తా చాటాడు.హసన్ తండ్రి వంట మాస్టర్గా పనిచేస్తున్నాడు.

ఇంటర్ ఫలితాల్లో సుంకు కళాశాల ప్రభంజనం

బి.కొత్తకోట: ఇంటర్మీడియట్ ఫలితాల్లో సుంకు ఉషా గౌతమి మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపల్ మంజునాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఎంపిసి గ్రూపు లో 1000 మార్కులకుగాను వై.భవ్య976, ఎ.మహేష్970, కె.శివశంకర్ 969 మార్కులతో తొలి మూడు స్థానాల్లో నిలిచారని, చెప్పారు. మొత్తం 13 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారన్నారు. బైపిసిలో 1000 మార్కులకుగాను కె.వైష్ణవి 981, ఎస్.షమీమ్ అంజూమ్ 972, ఎస్.మహినూర్ 958 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని,11 మంది విద్యార్థులు 900పైగా మార్కులు సాధించారన్నారు. ఎంఇసిలో ఎ.చరణ్తేజ 1000మార్కులకుగాను 950 మార్కులు వచ్చాయన్నారు. సిఇసిలో 1000 మార్కులకుగాను టి.మన్మిత 946, పి.నందిని 919, జి.పార్తీవ 906 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయేషా రెడ్డిశృతి రజిత మౌనిక

సత్తాచాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు

సునంద

ప్రజాశక్తి-నందలూరు

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్మీడియట్ లో కె.నిష ఎంపిసి 454, ఎ.మాధవి బైపిసి 417, సి.విజయ సిఇసి 463, సీనియర్ ఇంటర్లో డి.తనూజ ఎంపిసి 984, కె.సులక్షణ బైపిసి 976, ఐ.వినీత ఎంఇసి 942, టి.నవంతి సిఇసి 918 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మౌనిక తెలిపారు. ఆడపూరు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్మీడియట్లో ఎ.ఆయేషా ఎంపిసి403, డి.రెడ్డి శృతి బైపిసి 377, సీనియర్ ఇంటర్మీడియట్లో కె.రజిత ఎంపిసి 914, పి.మౌనిక బైపిసి 898, మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ మాధవిలత తెలిపారు. నందలూరు జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్లో ఒ.శివకీర్తి సిఇసి 410, సీనియర్ ఇంటర్మీడియట్లో శ్రీలత బైపిసి 894, పి శైలజ బైపిసి 885, టి.మౌనిక బైపిసి 797, కె.కార్తీక్ హెచ్ఇసి 801, ఎన్.సాయిచరణ్ సిఇసి 784, బి.నందిని సిఇసి 773, మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కె.శ్రీదేవి తెలిపారు. తిరుపతి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నందలూరు మండలం నల్ల తిమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన పోలేపల్లి సునంద సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసిలో 979 మార్కులతో విజయం సాధించింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఆయా కాలేజీల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ప్రయివేట్ కళాశాలలకు ధీటుగా..

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

మదనపల్లె అర్బన్ : ప్రయివేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల బాలక్రిష్ణమూర్తి తెలి పారు. ఇందులో ద్వితీయ సంవత్సరం సిఇసి నందు ప్రీతి లలితడాల్ 946 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అదే విధంగా జ్యోత్స్న 858 మార్కులు, వసుంధర 779 మార్కులు సాధించినట్లు చెప్పారు. అంతే కాకుండా కళాశాలలో మంచి ఉత్తీర్ణత సాధించినట్లు తెలి పారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు సేగు రెడ్డప్పరెడ్డి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

జ్ఞానాంబిక విద్యార్థుల ప్రభంజనం..

మదనపల్లె అర్బన్ : మదనపల్లికి చెందిన జ్ఞానాంబిక జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించి నట్లు కళాశాల అడ్మి నిస్ట్రేషన్ ప్రిన్సి పల్ రమా దేవితెలి పారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించి కార్పొరేట్ కళాశాలలు దీటుగా ఫలితాలు సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగానికి చెందిన సి.శిల్ప 991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. 2006లో స్థాపించిన జ్ఞానాంబిక జూనియర్ కళాశాల నేడు కార్పొరేట్ కళాశాల దీటుగా విద్యా బోధన అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందన్నారు. అకడమిక్ ప్రిన్సిపల్ ఆర్ వెంకటాచలపతి మాట్లాడుతూ కళాశాల ఉత్తీర్ణత 80.23శాతం ఉత్తీర్ణత వచ్చిందని పేర్కొన్నారు. జ్ఞానాంబికా విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు సీనియర్ ఇంటర్ ఎంపిసిలో సి.శిల్ప 991 మార్కులు, సుమియా 988 మార్కులు, ఎంఇసి నందు పా. పావన 976, పి.పావని 958 మార్కులు, బైసిపిలో బిందుప్రియ 959 మార్కులు, హఫసా 956 మార్కులు సాధించినట్లు తెలిపారు. సిఇసిలో అనిత 966 మార్కులు, తస్మియా 965 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి నందు వాణి 458 మార్కులు, కవిత 454 మార్కులు, ఎంఇసిలో రమ్యప్రియ 426 మార్కులు, పావని 412 మార్కులు సాధించినట్లు తెలిపారు. బైపిసిలో మేఘన 423, ఆఫరాఖానం 423 మార్కులు సాధించినట్లు తెలిపారు.

మదనపల్లె విద్యార్థుల విజయదుందుభి

మదనపల్లె అర్బన్ : స్థానిక విశ్వహిత మాస్టర్మైండ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మహేశ్వర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి నందు యం.కె.మమత 983 మార్కులు, ఎ.నీరజ 980 మార్కులు, కె.ఆశ 978 మార్కులు, వై.కవిత 972 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసి నందు సి.భావన 461 మార్కులు, కె.వందన 459 మార్కులు. పి.నందిని 454 మార్కులు, బి.వెన్నెల 453 మార్కులు, జి.పుష్ప 452 మార్కులు, ఎస్.చిట్టి 426 మార్కులు సాధించినట్లు తెలిపారు.

కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

ప్రతిభ చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

తంబళ్లపల్లె : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. మొదటి సంవత్సరం ఇంటర్లో 51 మంది విద్యార్థులకు గాను 39 మంది ఉత్తీర్ణత సాధించి 76శాతం, ద్వితీయ సంవత్సరంలో 55 మంది పిల్లలకు 47 మంది ఉత్తీర్ణులై 85 శాతం ఫలితాలు సాధించినట్లు అధ్యాపకులు వెంకట్రాముడు తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో కిరణ్మయి ఎంపిసిలో 428, రూప శ్రీ బైపిసి 339, సిఇసిలో శంషావల్లి 419, మార్కులతో ఎ గ్రేడ్ లో నిలిచారు. ఎంపిసి అశోక్కుమార్,1000 మార్కులకు గాను 950 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. వాసవీ 942 అలీషా, బైపిసిలో 918 యశ్వంత్కుమార్ 910 సిఇసిలో పవిత్ర 752 మార్కులు సాధించింది.

మోడల్ కళాశాలలో.. మొదటి సంవత్సరంలో 57 మంది విద్యార్థులకు 42మంది ఉత్తీర్ణులై 75 శాతంఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 61 మంది గాను 53 మంది ఉత్తీర్ణులై 87శాతం సాధించినట్లు ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంసిపి గ్రూప్లో సమతా 950 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది బైపిసి గ్రూపులో సుమాంజలి 927 మార్కులు, సిఇసి గ్రూపులో తేజస్విని 933 మార్కులు సాధించి జిల్లాలు మొదటి స్థానంలో నిలిచారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో బైపిసి సంధ్య 408 ఎంబిసిడిలో స్నేహిత 420, తీసి నందు చెంచమ్మ 418 మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో.. ఏడాది ఇంటర్మీడియట్ సంవత్సరం ప్రారంభం 15 మంది బాలికలకు గాను 11 మంది పాసై 73 శాతంఉత్తీర్ణత సాధించారు. బ్రహ్మశ్రీ 369 మార్కుల తో మొదటి స్థానం, చందన 340 మార్కులతో ద్వితీయ స్థానం నిలిచారు. విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి, తహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్ కుమార్, ఎంఇఒ త్యాగరాజు, అధ్యాపకులు ప్రశంసించారు.

ప్రతిభ సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

విశ్వం విద్యార్థుల విజయభేరి

కురబలకోట : ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశ్వం విద్యార్థులు విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అత్యున్నత మార్కులు సంపాదించారని అన్నారు. మొదటి సంవత్సరం సిఇసి గ్రూపులో రుక్సాన 451 సాదించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో తేజ 968, బైపిసిలో కొషిత 967, సిఇసిలో మమత 95 మార్కులు సాదించారని అన్నారు. వీరిని విశ్వం విద్యా సంస్థల చైర్మెన్ ఎం.ప్రభాకర్రెడ్డి అభినంచించారు. కార్యక్రమంలో -డైరక్టర్ బిడి.వెంకటరమణారెడ్డి, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రతిభ కనబరచిన మోడల్ కళాశాల విద్యార్థులు

లక్కిరెడ్డిపల్లి : ఎపి మోడల్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన సయ్యద్ సారిక షబ్నమ్ 945 (బైపిసి) తులసి 905 (బైపిసి) గణతేజ 897 (బైపిసి) లో మార్కులు సాధించారు. రాజేశ్వరి 844(ఎంపిసి) వెంకట తేజస్విరి 796(సిఇసి) మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన మోడల్ స్కూల్ పిజిటి అధ్యాపకులకు ప్రిన్సిపల్ రేఖ, వైస్ ప్రిన్సిపల్ రాజ్కుమార్, విజయకుమారి, విజయ ,శివశంకర్ రెడ్డి, విజయ, సుధాకర్, నిత్య పూజయ్య, సుజాతమ్మ, జమ్రుద్వేగం, శ్రీకల, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

బడుగుల అభివృద్ధే లక్ష్యం : ఎంపీ

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర ప్రభుత్వం బడుగుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం పీలేరులో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపి, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి, ఎస్టి, ఎస్సి మైనార్టీల అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం ముందుంటుందని చెప్పడానికి పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవే ఓ ఉదాహరణ అని అన్నారు. ఏఎంసి పాలక మండలిలో వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించామని చెప్పారు. బలహీనవర్గాల వారు ఉన్నత పదవులు, ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి సహకరిస్తాం సద్వినియోగం చేసుకోండని ఎంపీ పిలుపునిచ్చారు. సామాన్య కార్యకర్త అయిన ఎల్లయ్యను మార్కెట్ యాడ్ చైర్మన్ని చేయడం సంతృప్తిగా ఉందని, జగనన్న ప్రభుత్వంలో బడుగులకు, బిసి, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా చంద్రగిరి ఎల్లయ్య, వైస్ చైర్మన్గా రమేష్రెడ్డి, డైరెక్టర్ల చేత ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథ్ రెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్బాషా, పలు ప్రభుత్వ సంస్థల డైరెక్టర్లు, నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి నాయకులు, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లతో ఎంపీ,ఎమ్మెల్యేలు

రమేష్కుమార్రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

అసమర్థ పాలనకు చరమగీతం పాడుదాం : ఆర్ఆర్

ప్రజాశక్తి-చిన్నమండెం

అసమర్థ వైసిపి పాలనకు చరమగీతం పాడుదామని నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి ఆర్.రమేష్కుమార్రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీలో నిర్వహించిన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మాయ మాటలతో పేదల బ్రతుకులతో ఆడుకోవడం తప్ప రాష్ట్రంలో అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. వైసిపి పాలనలో విద్యుత్ చార్జీలు అధికంగా పెంచారని అన్నారు. ఇల్లు కట్టుకునే వారికి ఇసుక ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో పూర్తయిన టిడ్కో ఇళ్లకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా శిథిలావస్థకు చేరుకునే పరిస్థితికి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద తరగతి కుటుంబీకుల జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నారాయణమ్మ, మాజీ సర్పంచ్ కదిరి వెంకటాద్రి, మండల టిడిపి క్లస్టర్ ఇన్ఛార్జి దేవగోపాల్ నాయుడు, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రమీల, దేవనాద్రెడ్డి, రమణయ్య, రెడ్డి, తిమ్మారెడ్డిలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ అవసరం

ప్రజాశక్తి-రామాపురం

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ రామకృష్ణుడు తెలిపారు. గురువారం మండల లోని గ్రంథాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మే నెల 8వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేసుకోవాలని సూచించారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానశక్తి పెరుగుతుందని మనసు ప్రశాంతతగా ఉంటుందని చెప్పారు. గతంలో చాలామంది విద్యార్థులు గ్రంధాలయాలకు వచ్చి పుస్తకాలను చదవడం వల్ల ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయానికి వచ్చే అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగిల్ విండో బ్యాంకు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్రెడ్డి

అభివృద్ధి కోసమే సింగల్ విండో బ్యాంక్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని రైతులకు ఆర్థిక అభివృద్ధి కోసం సింగిల్ విండో బ్యాంకు భవనాన్ని నూతన సౌకర్యాలు చేసినట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సుమారు 53 లక్షల అంచనాతో నిర్మించిన కన్యమడుగు సింగిల్ విండో బ్యాంకు భవనాన్ని ఆయన ప్రారంభించారు. రైతుల సింగల్ విండో బ్యాంకు ద్వారా రుణాలు పొంది సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలన్నారు. డిజిఎం లిలీ క్యాథరే రైతులకు సేవింగ్ ఫిక్స్ డిపాజిట్లతో పాటు దీర్ఘకాలిక, స్వల్పకాలిక, బంగారాలపై రుణాలు ఇస్తామన్నారు. పంట రుణాలు కూడా పొందవచ్చని అన్నారు. లాకర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు మెరుగైన బ్యాంకు సేవలు అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరంరూ. రూ.15 లక్షలతో నిర్మించిన ఎఫ్పిఒ కలెక్షన్ సెంటర్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి టిసిబి డైరెక్టర్ అరుణమ్మ, కాంట్రాక్టర్లు నరేంద్ర రెడ్డి, వైవి రమణారెడ్డి, చీఫ్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, సూపర్వైజర్ రమణ, సింగల్ విండో డైరెక్టర్లు లీలావతి, షాదిక్, సిఇఒ భాస్కర్రెడ్డి, తహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్కుమార్, ఎపిఎం గంగాధర్, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, మల్లయ్య కొండ చైర్మన్ మర్రెడ్డి, ఆర్వికె చైర్మన్ రెడ్డి మల్రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రామ్మూర్తి, షాధిక్, రెడ్డప్పరెడ్డి, కోటిరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్రెడ్డి

కమ్యూనిటీ భవన్కు భూమిపూజ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణ పరిధిలోని బసినికొండ పంచాయతీలోని డ్రైవర్స్ కాలనీలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి గురువారం వాల్మీకి మహర్షి కమ్యూనిటి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో వాల్మీకి కులస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కమ్యూనిటీ భవన నిర్మాణం, వాల్మీయ ఆలయ నిర్మాణం కోసం ఎదురు చూశారని ఆ కళ నేటితో నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నవాజ్బాషా మాట్లాడుతూ బిసి అభ్యున్నతి కోసం తమ వైసిపి ప్రభుత్వం పాటు పడుతోందని అన్నారు. పట్టణంలో శ్రీక్రిష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయడం కూడా అందుతో బాగమేనని అన్నారు. బిసిలకు తగినంత ప్రాధాన్యతి ఇచ్చేది వైసిపి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి బి.నరేష్కుమార్రెడ్డి, ఎపిఎండిసి చైర్పర్సన్ జి.షమీమ్అస్లాం, మున్సిపల్ చైర్పర్సన్ మనూజ, వైస్ చైర్మన్ జింకవెంకటాచలపతి, కురబ సంఘం నాయకులు జబ్బల శ్రీనివాసులు, డాక్టర్ శివ, వాల్మీకి సంఘం నాయకులు తుమ్మల వెంకట రమణ, జయరాజ్, చలపతి, రిటైర్డ్ ఆర్డిఒ త్యాగరాజు, చినరెడ్డెప్ప, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

టపాసుల గోడౌన్లో సబ్ కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి- చిట్వేలు

టపాసుల గోడౌన్ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

మండల పరిధిలోని స్థానిక చిట్వేల్ లోని గరుగుపల్లి రోడ్డు పక్కన కామిశెట్టి విజయ ప్రతాప్కు చెందిన టపాసుల గోడౌన్ లైసెన్స్ సమయం ముగి యడంతో గురువారం సబ్ కలెక్టర్ పరహాన్ అహ్మద్ టపాసుల దుకాణాన్ని పరిశీలించారు. లైసెన్స్ తిరిగి రెన్యువల్ చేసుకోవడానికి టపాసులు గోడౌన్కు సంబంధించిన సేఫ్టీ సదుపాయాలను పరిశీలించారు. తాహశీల్దార్ మురళీ కృష్ణ దుకాణాలకు సంబంధించిన వివరాలను సబ్కలెక్టర్కు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేషం రాజు, విజయ ప్రతాప్ పాల్గొన్నారు.